ఆంధ్రజ్యోతి
కరీంనగర్
8
కరీంనగర్, శుక్రవారం 5 ఫిబ్రవరి 2016

# క్యాన్సర్ నుంచి రక్షించుకోవాలి

## 'క్యాన్సర్‌పై యువత అవగాహన పెంచుకోవాలి'

**సుభాష్‌నగర్:** క్యాన్సర్ వ్యాధిపై యువత అవగాహన పెంచుకోవాలని ధాత్రి ఫౌండేషన్, స్వర్ణభారతి ప్రతినిధి డాక్టర్ నాగేశ్వర్ అన్నారు. నగరంలోని ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ చికిత్సలో మూల కణాల పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 22 లక్షల మంది క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు. 2025 నాటికి సుమారు 20 మిలియన్ల మంది ఈ వ్యాధి బారిన పడతారని తెలిపారు. పొగ తాగడం, పౌష్టికాహార లోపం, వ్యాయామం లేకపోవడం వంటివి ఈ వ్యాధి రావడానికి గల కారణాలలో కొన్ని అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి నితిన్, లెక్చరర్లు డాక్టర్ బి రమేశ్, వి కరుణాకర్, యుజీ, పీజీ జంతుశాస్త్ర విద్యార్థులు పాల్గొన్నారు.